

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శనివారం 20 సెప్టెంబరు 2025

పేజీలు 8




నిరుపయోగంగా మారిన త్రాగునీటి కూలింగ్ ట్యాంకు

- కెఎంసి కార్యాలయ ఆవరణలోని మరుగుదొడ్ల వద్ద దుర్వాసన
- పరిశుభ్రతకు దూరంగా కెఎంసి ఆవరణ
- ఎక్కడ వేసిన చెత్త అక్కడే
- పన్నుల చెల్లింపు కేంద్రం త్రాగునీటి ట్యాంకు చుట్టూ పేరుకుపోయిన పాచి..
- ఆరోగ్యాశాఖాధికారి కార్యాలయం వద్ద అదే పరిస్థితి



విరిగిపోయిన బాత్‌రూం డోర్లు

## అక్కడకు వెళితే

# ముక్కు ముసుకోవలసిందే

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోండి అంటూ కర్నూలు నగర పాలక సంస్థ తన ప్రజలకు పదే పదే చెబుతూ ఉంటుంది. పరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యం ముడిపడి ఉంటుందని కూడా గుక్క తిప్పుకోకుండా నగరపాలకసంస్థ అధికారులు చెబుతూ ఉంటారు. నగరంలో రోడ్లపై ప్రజలు వేసే చెత్తా చెదారాన్ని ఊడ్చేస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచే పని చేసే బాధ్యతను మోస్తున్న కెఎంసి ఆ పని చేస్తూ చెత్తను రోడ్లపై వేయొద్దని... నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో తనకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ ఉంటుంది. ప్రజలకు ఇంతలా ఆరోగ్య సూతాలు చెబుతూ నగరాన్ని ఎలా పరిశుభ్రంగా ఉంచుకోవాలో చెబుతున్న నగరపాలక సంస్థ కార్యాలయం ఎలా ఉండాలి? ప్రజలకే ఇంత చెబుతున్న కెఎంసి కార్యాలయం పచ్చదనం-పరిశుభ్రతకు నిలయంగా ఉంటుందనే ఎవరైనా అనుకుంటారు ఇది సహజం. అయితే, ఇదంతా ఒట్టిదే. కెఎంసి కార్యాలయం మేడిపండు చందంగా ఉంది. ముందు ఇంటిని

మిగతా 2లో



చెత్తతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతున్న చెత్త కుండీ



కార్యాలయ ఆవరణంలో త్రాగునీటి కొళాయి వద్ద అపరిశుభ్రంగా ఉన్న దృశ్యం



కార్యాలయ ఆవరణంలో అపరిశుభ్రంగా ఉన్న దృశ్యం

## జొన్నగిరిలో ఏడాదికి

# వెయ్యి టన్నుల బంగారం

- రాష్ట్ర ప్రభుత్వం అనుమతివ్వడమే ఆలస్యం
- దేశంలో భారీగా పెరుగనున్న బంగారం ఉత్పత్తి
- 8 నుండి 10 సంవత్సరాలు దొరకనున్న బంగారం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** భారతదేశ బంగారు ఉత్పత్తిలో సరికొత్త అధ్యాయానికి తెరలేవబోతోంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి వద్ద ఏడాదికి వెయ్యి టన్నుల బంగారాన్ని వెలికి తీయబోతున్నారు. ఇప్పటికే పర్యావరణ అనుమతులు రాగా, రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే వెంటనే

మిగతా 2లో



గోల్డ్‌మైన్‌లో తవ్వకాలు నిర్వహిస్తున్న ఊహా చిత్రం

## అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ డా.,ఏ.సిరి

2లో



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఏ సిరి

# రూ.100కు 45 కేజీల ఉల్లి

- చౌకగా ఇస్తున్నాం కొనండంటున్న అధికారులు
- మార్కెట్‌లో కిలో 50 పైసలకే దొరికిన ఉల్లి



కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో ఉల్లి నిల్వ ఉన్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

## విద్యార్థుల కష్టాలపై

# అధికారుల మౌనం

- రుద్రవరం ప్రభుత్వ పాఠశాల దుస్థితి వర్ణాతీతం
- ఎమ్మెల్యే హెచ్చరించిన మారని అధికారుల తీరు
- పాఠశాల సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రుల డిమాండ్

6లో



పాఠశాలలోని ఒకే గదిలో విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న దృశ్యం

## ముగ్గురు నిందితులు

# అరెస్టు

- బంగారు ఆభరణాలు,రెండు కార్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన టూటౌన్ సిఐ నాగరాజారావు

2లో



నిందితులను చూపి వివరాలు వెల్లడిస్తున్న సిఐ

## ఎస్సీ,ఎస్టీ కేసులో ఐదు మందికి

# జైలు,జరిమాన

2లో

సూర్య www.suryaa.com

శనివారం 20 సెప్టెంబరు 2025

# జొన్నగిరిలో ఏడాదికి వెయ్యి టన్నుల బంగారం

(మొదటి పేజీ తరువాయి)

తవ్వకాలకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు దక్కన్ గోల్డ్‌మైన్స్ లిమిటెడ్ కంపెనీ ప్రకటించింది. దేశంలో ప్రస్తుతం ఏడాదికి 1500 టన్నుల బంగారం వెలికి తీస్తుండగా, ఒక్క తుగ్గలి మండలం జొన్నగిరి వద్ద బంగారు గనుల నుండే ఏడాదికి వెయ్యి టన్నుల బంగారం తవ్వి తీయబోతుండడం సరికొత్త చరిత్ర సృష్టించ బోతోంది. బంగారం దిగుబడిలో భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే తొలి రెండేళ్ళ 750 కేజీల బంగారాన్ని దక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ ఉత్పత్తి చేస్తుంది. ఆ తర్వాత ఏడాది నుండి వెయ్యి కేజీల బంగారం వెలికి తీయవచ్చని ఆ సంస్థ అంచనా వేస్తోంది. జొన్నగిరి వద్ద బంగారం వెలికితీసే పని ప్రారంభమైతే దేశంలో గనుల నుండి బంగారాన్ని వెలికి తీసే తొలి ప్రైవేట్ కంపెనీగా దక్కన్ గోల్డ్‌మైన్స్ రికార్డు సృష్టించబోతోంది.

జొన్నగిరి వద్ద పూర్వపు రోజుల్లోనే బంగారం కోసం తవ్వకాలుజరిపిన ఆనవాళ్లున్నాయి. జొన్నగిరి గ్రీన్‌స్టోన్ బెల్ట్ తూర్పు ధార్వార్ క్రాటన్‌లో ఈ బంగారు గనులను ఒక భాగంగా గుర్తించారు. ఇక్కడ పాత శిథిలాలు, కొట్టిన గుర్తులు చూస్తే బంగారం కోసం పూర్వీకులు పని చేశారని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించింది. 1991-94 మధ్య దీనిపై విస్తృత పరిశోధనలు జరిగాయి. ఈ ప్రాంతాన్ని ఐదు జోన్లుగా విభజించి సర్వేలు చేసి ఎంత మేర బంగారం లభిస్తుందో తేల్చారు. జియో మైసూరు కంపెనీ ఆధ్వర్యంలో తవ్వకాలు జరిగాయి. గవానికొండ, డోనా వెస్ట్, డోనా ఈస్ట్, నార్త్ మరియు సౌత్ బ్లాకులుగా చేసి తవ్వకాలు జరిపారు. 2006లో జియో మైసూర్ కంపెనీ 5.97 చదరపు కిలోమీటర్ల మైనింగ్ లీజుకు దరఖాస్తు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2013, అక్టోబర్ 21వ తేదీన మైనింగ్ లీజ్ డీడ్ చేసింది. 2043 అక్టోబర్ 20వ తేదీ వరకు అటవీ మంత్రిత్వ శాఖ నుండి పర్యావరణ అనుమతులు కూడా వచ్చినట్లు జియో మైసూర్ తెలిపింది. తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ బ్లాకులుగా విభజించి తవ్వకాలు చేయగా, ఒక్క తూర్పు బ్లాక్‌లోనే 6.8 టన్నుల బంగారం తవ్వి తీయవచ్చని, మరింత లోతుగా అధ్యయనం చేసిన తర్వాత రానున్న15 సంవత్సరాల్లో 14 టన్నుల వరకు బంగారాన్ని వెలికి తీయవచ్చని నిర్ణయించారు. డోనా వెస్ట్‌లో కూడా బంగారం తవ్వి తీయవచ్చని తేల్చారు. దీంతో దక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే బంగారాన్ని వెలికి తీసేందుకు సిద్ధమవుతోంది. దీంతో కర్నూలు జిల్లా చరిత్రలోనే కాకుండా భారత్‌లోనే సరికొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోంది.

# అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో అర్జీదారులు సంతృప్తిచెందే విధంగా పిజిఆర్ఎస్ ఫిర్యాదులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి జిల్లా స్థాయి అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పిజిఆర్ఎస్, పారిశుద్ధ్య నిర్వహణ, ఉల్లి ఎన్యూమరేషన్, యూరియా సరఫరా, హౌసింగ్, ఎంఎస్ఎంఈ పార్కుల భూసేకరణ వంటి అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకోవాలని, అర్జీలలో ఆర్థిక సంబంధం లేని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అర్జీలలో ఆర్థిక సంబంధం లేని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. సమస్య పరిష్కారం తర్వాత అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్ సులభంగా అర్థమయ్యేలా ఉండాలని, వాట్సప్ ద్వారా కూడా పంపాలన్నారు. పిజిఆర్ఎస్ కాల్ సెంటర్ ఫీడ్ బ్యాక్ సంతృప్తికరంగా లేదని గుర్తు చేస్తూ వచ్చే సమీక్ష నాటికి దానిలో మెరుగులు రావాలని స్పష్టం చేశారు. వ్యవసాయంపై మాట్లాడుతూ రైతులు ఉల్లి పంట పక్వానికి వచ్చిన తర్వాత కోతలు వేయాలని సూచించారు. వర్షాల వల్ల దెబ్బతిన్న ఉల్లి పంట ఎన్యూమరేషన్‌ను జాగ్రత్తగా చేయాలని, పెండింగ్‌లో ఉన్న క్రాప్ బుకింగ్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. యూరియా సరఫరా సమయానికి జరిగేలా రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో పాఠశాలలు, అంగన్‌వాడి భవనాల పరిస్థితిని వెరిఫై చేసి శిథిలావస్థలో ఉంటే వెంటనే మార్పులు చేయాలని కలెక్టర్ డిఈఓ, ఐసిడిఎస్ పిడికి ఆదేశాలు ఇచ్చారు. పిల్లల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇటీవల జరిగిన ప్రమాదాలను గుర్తు చేశారు. కోర్టు కేసుల్లో నిర్లక్ష్యం చేయరాదని, సకాలంలో అప్పీలు దాఖలు చేయాలని అధికారులను కోరారు. అనంతరం ప్రధాని ఆవాస్ యోజన అర్బన్-2లో భాగంగా రూపొందించిన అంగీకార్ 2025 పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య, డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ. 100కు 45 కేజీల ఉల్లి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** మంచి తరుణం మించిన దొరకదు అంటోంది జిల్లా అధికార యంత్రాంగం. ఈ ఆదివారం కర్నూలు మార్కెట్ యార్డులోని 7వ నంబర్ గోడౌన్ వద్ద 45 కేజీల ఉల్లి బస్తా కేవలం 100 రూపాయలకే ఇస్తామంటూ ప్రకటించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య. కర్నూలు మార్కెట్‌యార్డుకు ఈ సీజన్‌లో పెద్ద ఎత్తున ఉల్లి పంటను తరలించారు. రైతులు. సరుకు పచ్చిగా ఉందని, నాణ్యత లేదని మార్కెట్‌లో వ్యాపారులు తొలిరోజుల్లో మార్కెట్‌కు వచ్చిన ఉల్లిని కొనకుండా ఆపేశారు. దీంతో ఉల్లి ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. కిలో 50 పైసలకూ వ్యాపారులు కొన్నారు. ఉల్లి ధరలు పడిపోవడంతో రైతులు ఆందోళన చేశారు. తమను ఆదుకోవాలంటూ ప్రభుత్వాన్ని కోరారు. స్పందించిన ప్రభుత్వం వెంటనే క్వింటాలు ఉల్లికి 1200 రూపాయలు చెల్లించి తామే కొనుగోలు చేస్తామని ప్రకటించింది. మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లిని కొనుగోలు చేసింది. రాష్ట్రంలోని రైతు బజార్లకు తరలించింది. ఆ తర్వాత వ్యాపారులు ఎంత ధరకు కొన్నా మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించాలని నిర్ణయించింది. దీంతో వ్యాపారులు ఉల్లి ధరను మరీ తగ్గించేసి కొనుగోలు చేశారు. ప్రభుత్వం మాత్రం 1200 రూపాయలను చెల్లించేందుకు 10కోట్ల రూపాయలను విడుదల చేసింది. పెద్ద ఎత్తున తరలివస్తున్న ఉల్లి పంటతో కర్నూలు మార్కెట్‌యార్డు నిండిపోయింది. ఒకవైపు పచ్చి సరుకు, మరోవైపు వర్షాల కారణంగా యార్డులో ఉల్లి బస్తాలను నిల్వ చేసుకునే సౌకర్యం లేకపోవడంతో శుక్ర, శనివారాలు కర్నూలు మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించారు. మరోవైపు ఎమ్మిగనూరులో ఉల్లి కొనుగోలును ప్రారంభించారు. ఇప్పుడు కర్నూలు మార్కెట్ యార్డులో నిల్వ ఉన్న ఉల్లిని ఖాళీ చేసేందుకు తక్కువ ధరకు ప్రజలకు ఉల్లిని అమ్మాలని అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆదివారం 45 కేజీల ఉల్లి బస్తాను 100 రూపాయలకే ఇస్తున్నామని, వ్యాపారస్తులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బజ్జీ కొట్టు వాళ్ళు, ఇతర హోటళ్ల వాళ్లు ఉల్లిని కొనుగోలు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మరి వ్యాపారులు స్పందిస్తారని ఆశిద్దాం.

# ఎల్ఆర్ఎస్ స్కీమ్ ను సద్వినియోగం చేసుకోండి

**22న ఎల్ఆర్ఎస్ మేళా**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఉన్న అనధికార లే అవుట్లలో స్థలాలు కొనుగోలు చేసిన ప్రజలు ఎల్ఆర్ఎస్ ( లేఅవుట్‌రెగ్యులరైజేషన్ స్కీమ్) లో దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి రాజేష్ లు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పట్టణంలోని 120 కు పైగా అనధికారిగా లేఅవుట్లు ఉన్నాయని వాటిని తప్పనిసరిగా క్రమబద్ధీకరించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం నుండి శిల్ప నగర్, అన్నమయ్య సర్కిల్, లక్ష్మణ్ టాకీస్, రిలయన్స్ ట్రెండ్స్, ఎద్దుల మార్కెట్, కర్నూల్ రోడ్డు, గూడూరు రోడ్డు, మంత్రాలయం రోడ్డు ప్రాంతాల్లో ఎల్ఆర్ఎస్ మేళా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# అక్కడకు వెళితే ముక్కు మూసుకోవలసిందే

(మొదటి పేజీ తరువాయి)

చక్కబెట్టుకునే పనిని కెఎంసి మరిచిపోయినట్లుంది. నగరపాలక సంస్థ కార్యాలయం పరిశుభ్రతకు దూరంగా ఉంది. కెఎంసి కార్యాలయం ఆవరణలో ఉన్న మరుగుదొడ్డి అపరిశుభ్రతకు చిరునామాగా కనిపిస్తోంది. ప్రజలు పన్నులు చెల్లించేందుకు ఏర్పాటు చేసిన ప్రాంతంలో ముక్కుమూసుకోకుండా నిలబడడం కష్టమే. ఇక, పన్నులు చెల్లించేందుకు వచ్చే ప్రజల కోసం ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకు చుట్టూ పాచి పేరుకుపోయింది. తప్పనిసరై ఆ నీళ్లు తాగితే రోగాలు రావడం ఖచ్చితం. ఇక, అక్కడే ఏర్పాటు చేసిన చెత్త బుట్టలు చెత్తతో నిండిపోయి చెత్త బయటపడుతున్నా వాటిని తొలగించ లేకపోతోంది కెఎంసి. కెఎంసి ఆరోగ్యాధికారి కార్యాలయం బయటే అపరిశుభ్రత తాండవిస్తోంది. రోజూ కార్యాలయాన్ని శుభ్రం చేస్తారా? లేదా? అన్నట్లుగా అక్కడి వాతావరణం ఉంది. తన కార్యాలయానే శుభ్రం చేసుకోలేని కెఎంసి అధికారులు స్మార్ట్ సిటీ అంటూ, పచ్చదనం-పరిశుభ్రత అంటూ ప్రజలకు ఉపదేశాలిస్తున్నారు. కెఎంసి ముందు తన కార్యాలయాన్ని, ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకునే ప్రయత్నం చేస్తే బాగుంటుందని ప్రజలు అంటున్నారు.

# ముగ్గురు నిందితులు అరెస్టు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** తక్కువ ధరకే పొలాలు అమ్ముతామని మోసాలు చేస్తున్న తెలంగాణకు చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.42లక్షలు విలువ చేసే రెండు కార్లు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు టుటౌన్ సిఐ నాగరాజారావు తెలిపారు. నగరంలోని టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణకు చెందిన చిక్కిరి మల్లేష్, పెరుమాళ్ల మేరీ, ఎం మల్లికలు కర్నూలుకు చెందిన ఓ వ్యక్తికి ట్విట్టర్ ద్వారా అకౌంట్ ఓపెన్ చేసి తక్కువ ధరకే విలువైన పొలాలు ఇప్పిస్తామని నమ్మించి విడతల వారికి రూ.3కోట్ల80లక్షలు వసూలు చేసుకుని స్పందించకపోవడంతో స్థానిక టుటౌన్ పోలీసులను ఆశ్రయించారన్నారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండు బృందాలను ఏర్పాటు చేసి నిందితులను శుక్రవారం పట్టుకున్నట్లు తెలిపారు. గతంలో కూడా ముగ్గురు నిందితులు ట్విట్టర్ ద్వారా న్యూడ్ వీడియోలు పెట్టి ప్రజల నుండి డబ్బులు వసూలు చేసినట్లు తెలిసిందన్నారు. అందులో భాగంగా ఈ వ్యక్తి కూడా న్యూడ్ వీడియోస్ ద్వారా ట్రాప్ అయి వారికి విడతల వారిగా డబ్బు చెల్లించినట్లు విచారణలో తేలిందన్నారు. ఈ ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.41లక్షల26వేలు విలువ గల రెండు కార్లు, మోటారు సైకిల్, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జున, క్రైం పార్టీ పోలీసులు మహేంద్ర, రవి, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ కేసులో ఐదు మందికి జైలు,జరిమాన

**ముద్దాయిలు ఒకే కుటుంబానికి చెందిన వారు..!!**



**కర్నూలు క్రైం,మేజర్‌న్యూస్ :** నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన సుగాలి గోవిందమ్మ కుటుంబం పై అదే కాలనీకి చెందిన ఒకే కుటుంబంలోని శ్రీనివాసులు,దేశరాజు,సరోజా, నాగజ్యోతి,వెంకటేశ్వర్లు అనే ఐదు మంది చిన్న విషయానికి రెండు పర్యాయాలు కాళ్లు,చేతులతో,కట్టెలతో దాడి చేసి కులం పేరుతో దూషించారు.ఈ విషయం పై సుగాలి గోవిందమ్మ,ఆమె భర్త లోక్ నాయక్ 2018లో నాల్గవ పట్టణ పోలీసులను ఆశ్రయించి ఒకే నెలలో రెండు సార్లు కేసులు నమోదు చేయించారు.వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కులం పేరుతో దూషించిన కేసులో అదే కాలనీకి చెందిన ఒకే కుటుంబంలోని శ్రీనివాసులు, దేశరాజు,సరోజా, నాగజ్యోతి,వెంకటేశ్వర్లు అనే ఐదు గురి పై 2018లో నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేశారు.ఈ కేసు అప్పటి నుండి ఎస్సీ,ఎస్టీ కోర్టులో విచారణ కొనసాగుతూ..శుక్రవారం సాక్ష్యాలు రుజువు కావడంతో 6వ అడిషనల్ న్యాయమూర్తి వాసు తమ తీర్పును వెల్లడించారు.ఈ కేసులో ముద్దాయిలుగా ఉన్న ఐదు మందికి జైలు శిక్షతో పాటు జరిమాన విధించారు.ఏ-1 ముద్దాయి శ్రీనివాసులుకు 7 సం,,ల 8 నెలలు జైలు శిక్ష,రూ.15 వేలు జరిమాన,ఏ-2 నుండి ఏ-5 ముద్దాయిలు దేశరాజు,సరోజా,నాగజ్యోతి, వెంకటేశ్వర్లుకు 5 సం,,ల 7నెలల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమాన విధించారు.రెండవ కేసులో శ్రీనివాసులుతో పాటు మిగిత నలుగురు కుటుంబ సభ్యులకు 9 సం,,ల 8 నెలలు జైలుశిక్ష,శ్రీనివాసులకు రూ.25 వేలు జరిమాన,మిగిత నలుగురికి ఒక్కొక్కరికి రూ.20 వేలు జరిమాన విధించారు.ముద్దాయిలను నాల్గవ పట్టణ పోలీసులు జైలుకు తరలించారు.

# మహానంది క్షేత్రంలో ఘనంగా నందీశ్వర అభిషేకం

**మహానంది, మేజర్‌న్యూస్ :**

ప్రముఖ పుణ్య క్షేత్రమైన మహానందిలో నందీశ్వర (బసవన్న) అభిషేకం వేదపండితులు వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వేదపండితులు బ్రహ్మశ్రీ రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మల వేదమంత్రాలతో బాద్రపద బహుళ త్రయోదశి మహాప్రదోషం కాలాన్ని పురస్కరించుకొని ఈ అభిషేకాన్ని నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, పీఠార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించి పంచామృతాలతో, విశేష ద్రవ్యాలతో అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక అలంకారాలతో భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజమాణిక్య శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# మాతా,శిశు మరణాలను జీరో స్థాయికి తేవాలి : నంద్యాల కలెక్టర్



–మాతా శిశు మరణాలపై సమగ్ర సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో మాతా శిశు మరణాలను గణనీయంగా తగ్గించి జీరో స్థాయికి తీసుకుని రావాలని వైద్య స్త్రీ శిశు సంక్షేమ అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మొదటి త్రైమాసికంలో జరిగిన మాతా శిశు మరణాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో మాతా శిశు మరణాలకు సంబంధించి ఏ ఒక్క మరణం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య, స్త్రీ శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవానికి హామీ ఇవ్వడం, శిశువుల ఆరోగ్య రక్షణ కల్పించడం ఆరోగ్య శిశు సంక్షేమ శాఖలు అత్యంత ప్రాధాన్యతగా భావించి వైద్య సేవలు అందించాలన్నారు. మాతృ, శిశు మరణాల వారిగా కలెక్టర్ సమీక్షిస్తూ గర్భధారణ ప్రారంభం నుంచి డెలివరీ వరకు ప్రతి దశలో అంగన్‌వాడీ, ఏఎన్‌ఎం, ఆశా వర్కర్ల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. గర్భిణీలకు రెగ్యులర్‌గా ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందజేయడంతో పాటు పోషకాహార ప్యాకేజీలు తప్పనిసరిగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు రక్తహీనత సమస్యను నివారించడమే కాకుండా గర్భిణీల రక్తపోటు, బరువు, ఆరోగ్య స్థితిని నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈసమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, స్త్రీ శిశు సంక్షేమ అధికారి లీలావతి, డిసిహెచ్ఎస్ఓ లలిత, డిఐఓ సుదర్శన్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్టు పేరుతో వచ్చే కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** డిజిటల్ అరెస్టు పేరుతో వచ్చే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు పోలీసులమని, సీబిఐ అధికారులమని లేదా ఇతర ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ వీడియో కాల్స్ చేస్తూ మీ మీద కేసు నమోదైందని గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ఇరుకున్నారని, మీరు అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్నారని వచ్చే కాల్స్ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరికి కూడా వీడియో కాల్ ద్వారా అరెస్టు గురించి సమాచారం చెప్పడం పోలీసుల పని కాదన్నారు. కేసులో సహాయం చేస్తామని, నమ్మించి తాము సూచించిన బ్యాంకు ఖాతాకు భారీగా నగదు పంపాలని కోరుతారన్నారు. తమతో మాట్లాడిన వివరాలను ఎవ్వరికీ తెలపకుండా ఉండాలని తమ బ్యాంకు ఖాతాను రిజర్వు బ్యాంకు సహకారంతో పరిశీలించాల్సి ఉందని, వివరాలు సేకరించి తమ యొక్క బ్యాంకు ఖాతాలలో ఉన్న డబ్బును కాజేస్తారని జాగ్రత్తగా ఉండాలన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాలలో రాయలసీమ ఉద్యమ నేత, టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఎంవీ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నంద్యాల ప్రభుత్వాసుపత్రి ఆవరణంలో నూనెపల్లె కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు సగినాల తిమ్మయ్య, నంద్యాల జిల్లా యాదవ మహాసభ నాయకులు గోపాల్‌యాదవ్, లయన్స్ క్లబ్ అన్న ప్రసాద వితరణ పర్యవేక్షకులు పెసల శ్రీకాంత్‌లు బైరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో పేద రోగులకు అన్నదాన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైరెడ్డి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. రాయలసీమ హక్కులు, నీళ్లు, నిధులు, నియామకాల కోసం అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడూరు సంజీవరెడ్డి, పోలూరు నాగేశ్వరరెడ్డి, బోధనం నందకుమార్‌యాదవ్, చాబోలు లింగమయ్య, శ్రీనివాసరెడ్డి, పెరుమాళ్ళ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు. అలాగే బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో సెంట్రల్ ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.



**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే, రాయలసీమ ముద్దుబిడ్డ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు శివారెడ్డి, సుబ్బరాయుడు, జగదీష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కొలనుభారతి పుణ్య క్షేత్రంలోని సరస్వతి ఆలయంలో విశేష పూజలు చేశారు. అనంతరం వృద్ధాశ్రయం వద్ద కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమంను చేపట్టారు. బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నియోజక వర్గాన్ని గతంలో ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్నా, మల్లికార్జున, చాంద్‌బాష, గోపాల్‌రెడ్డి, గొల్లన్న, బైరెడ్డి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కత్తితో దాడి చేసిన వ్యక్తి అరెస్టు



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల పరిధిలోని 80–బన్నూరు గ్రామంలో ఈనెల 17వ తేదీన గ్రామానికి చెందిన హర్షపోగు సీమోనుపై అదే గ్రామానికి చెందిన హర్షపోగు యల్లయ్య అలియాస్ ఏలిషా కత్తితో దాడి చేసినట్లు ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. కత్తితో దాడి చేసిన ముద్దాయి హర్షపోగు యల్లయ్యను శుక్రవారం 80–బన్నూరు గ్రామ శివారుల్లో ఉన్న జంబులమ్మ గుడి దగ్గర అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా దాడికి గల కాంణాలు ఎస్ఐ తెలుపుతూ హర్షపోగు ఏలియా తాగుడుకు బానిసై ఆస్థి పంపకాలు పంచకపోగా తనపై కేసు పెట్టాడనే ఉద్దేశ్యంతో సీమోనుపై కత్తితో హత్యాయత్నం చేసి రక్తగాయాలు చేశారని తెలిపారు. సీమోను ఇచ్చిన ఫిర్యాదు మేరకు యల్లయ్యను అరెస్టు చేసి అదుపులోకి తీసుకొని హత్యాయత్నానికి ఉపయోగించిన రెండు కత్తులను స్వాధీనం చేసుకొని రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించడం జరిగిందని జూపాడుబంగ్లా ఎస్ఐ మల్లికార్జున తెలిపారు.

# ఉపాధ్యాయురాలు గౌరవ డాక్టరేట్ పొందడం పట్ల హర్షం



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న షహనాజ్ బేగం గణితంలో పీహెచ్‌డీ పట్టా పొందడం పట్ల హెడ్‌మాస్టర్ పి మాలీక్ ఖాన్, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహ కోశాధికారి ఏ.కృష్ణార్జునరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, ఆపత్ మండల నాయకులు అభినందనలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు.తదనంతరం వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ డాక్టర్ బి శ్రీనివాసరెడ్డి గైడెన్సీలో యోగివేమన విశ్వవిద్యాలయం నుంచి గణితంలో ఎఫెక్ట్ ఆఫ్ విస్కోసిటీ యాక్టివేషన్ ఎనర్జీ ఆన్ కన్వెక్టివ్ హీట్ ట్రాన్స్‌ఫర్ ఆఫ్ నానో ఫ్లూయిడ్స్ అనే అంశంపై పరిశోధనలు చేసినందుకు పీహెచ్‌డీ లభించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మోహిద్దీన్, లక్ష్మి నరసింహుడు, జగదీశ్వరి, ఆపత్ నాయకులు నాగసుబ్బ నాయక్, పార్థసారధిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**అవుకుమేజర్,న్యూస్:** మండల కేంద్రమైన అవుకు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రధాన ఉపాధ్యాయులు హేమియా శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాలలో జరిగిన జిల్లా స్థాయి డిబేట్ పోటీలలో ప్రథమస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అవుకు ఆదర్శ పాఠశాలలోని పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న మేఘన, హరి, స్పందన ఎంపికైనట్లు, వ్యాసరచన పోటీలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న సుజోష్ణవి, ఇందు, లక్ష్మిరాణి విద్యార్థులు రెండవ స్థానం సాధించడం జరిగిందన్నారు. ఈ విజయానికి కారణమైన ఆంగ్ల ఉపాధ్యాయులు విశ్వనాథ్, సురేష్, వలిని ఉపాధ్యాయులు అభినందించారు.

# విద్యార్థులు హిందీ భాష పై పట్టు సాధిస్తే అవకాశాలు అధికం



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు హిందీ భాష నేర్చుకుని దానిపై పట్టు సాధిస్తే జాతీయ స్థాయిలో అవకాశాలు అధికంగా ఉంటాయని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి. శ్రీనివాస్ పేర్కొన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ డిగ్రీ కాలేజీలో హిందీ విభాగం అధ్యాపకురాలు ఎం పార్వతి ఆద్వర్యంలో శుక్రవారం జాతీయ హిందీ దినోత్సవం వేడుకలను సిల్వర్ జూబ్లీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ డా. శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. భాషను ఆధారంగా చేసుకుని మనల్ని ప్రాంతాలుగా విభజించారని, ప్రపంచంలో ఎన్ని భాషలు ఉన్నా మాతృభాష ముఖ్యమని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ డా.బి ఆర్ ప్రసాద్‌రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిందీ అధ్యాపకులు రామలింగారెడ్డిలు మాట్లాడుతూ హిందీ భాష కూడా మన దేశ భాష అని విద్యార్థులు స్వచ్ఛంధంగా హిందీని నేర్చుకోవాలని సూచించారు. హిందీ రాజభాష అని స్వాతంత్ర్య పోరాటంలో మనం విజయం సాధించామంటే దానికి ముఖ్య కారణం హిందీ భాష అని గుర్తు చేశారు. నందికోట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిందీ అధ్యాపకులు ఎస్ ఖాజుద్దీన్, బాటనీ అధ్యాపకులు స్వప్నశ్రీలు హిందీ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్లు డా.కె నాగరాజ్‌శెట్టి, డా. అక్తర్ భాను, డా. షామీద, డా. అనూష, బి వెంకన్న, సిల్వర్ జూబ్లీ ఫిజికల్ డైరెక్టర్ డా.వై పక్కీరయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హోంగార్డు ఉద్యోగం నియామక పత్రం అందజేత



దాసరి పెద్ద స్వామికి నియామక పత్రం అందిస్తున్న హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందిన ఓ హోంగార్డు కుటుంబానికి జిల్లా పోలీసు శాఖ అండగా నిలిచింది. విధి నిర్వహణలో ఉంటూ హోంగార్డు దాసరి మునిస్వామి(హెచ్‌జి.నెం 38) అనారోగ్యంతో మార్చి 25న మృతిచెందాడు. ఈయన కుమారుడు దాసరి పెద్ద స్వామికి జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ కారుణ్య నియామకం కింద హోంగార్డు ఉద్యోగం ఇస్తూ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు హోంగార్డు నియామక పత్రాన్ని జిల్లా పోలీసు కార్యాలయంలో హోంగార్డు కమాండెంట్ కార్యాలయంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ యం మహేష్ కుమార్ మృతిచెందిన హోంగార్డు కుమారుడికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ భాస్కర్ రావు, హోంగార్డు డిఎస్పీ ప్రసాద్, ఆర్ఐ జావేద్, జూనియర్ అసిస్టెంట్ కె మాధవి లత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 22 నుంచి శ్రీ చౌడేశ్వరీదేవి దసరా ఉత్సవాలు ప్రారంభం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** ఈ నెల 22వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈ.ఒ , అసిస్టెంట్ కమీషనర్ ఎన్. శ్రీనివాస రెడ్డి తెలిపారు. 22వ తేదీ ఆసియుజ శుద్ధ పాడ్యమి రోజున అమ్మవారిని శైలపుత్రి అలంకారంలో అలంకరిస్తారు. 23న బ్రహ్మచారినిగా, 24న చంద్రఘంటా అలంకారం, 25న కూష్మాండదేవి, 26న స్కందమాత, 27న కాత్యాయని, 28న కాలరాత్రి, 29న మహాగౌరీ, 30న దుర్గాష్టమి రోజున మహాదుర్గగా అక్టోబరు 1వ తేదీన సిద్ధిధాత్రి దేవిగా 2న విజయదశమి రోజున శ్రీ చౌడేశ్వరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అదేరోజు సాయంకాలం షమి పూజ, సింహవాహన సేవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈ.ఒ శ్రీనివాస రెడ్డి తెలిపారు.

సూర్య
www.suryaa.com



# భక్తిశ్రద్ధలతో ఎల్లార్తి గురుశిష్యుల ఉరసు మహోత్సవం



గంధాన్ని మోస్తున్న నూర్‌బాబా



హజరత్ శేక్షావలితాతను దర్శించుకుంటున్న ఫిరోజ్‌ఖాన్,కేఈ ప్రభాకర్

### – తాతలను దర్శించుకున్న మంత్రి ఫరూక్ తనయుడు ఫిరోజ్‌ఖాన్,కేఈ ప్రభాకర్

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో కొలువైన గురుశిష్యులైన హజరత్ షాషావలితాత,హజరత్ శేక్షావలితాతల 363వ ఉరసు మహోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కర్ణాటక రాయచూర్‌కు చెంది సర్గీయ ఆహమ్మద్ ఖాద్రీ తనయుడు నూర్‌బాబా గంధాన్ని మోశారు.తాతలకు ప్రత్యేకంగా పూజలు చేశారు.ఈ సందర్భంగా విలేకరుల తో నూర్‌బాబా,కుటుబ సభ్యులు మాట్లాడారు.వక్ఫ్‌బోర్డు శాఖాధికారులు ఉరసు ఉత్సవాలకు ఎంత ఖర్చులు పెట్టారో తెలియదని గానీ గంధాన్ని నిర్వహించడానికి మాత్రం మాకు డబ్బులు నవ్వడంలేదని ఖర్చులను తామే భరించే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు.దర్గాలు వక్ఫ్‌బోర్డు ఆధీనం అయినప్పటి నుండి ప్రతి సారీ స్వతగా ఖర్చులను భరిస్తున్నామన్నారు.తాతల ఉరస్సు ఉత్సవాలకు టీడీపీ సీనియర్ నాయకుడు ఈడిగ గోవింద్‌గౌడ్, తనయులు పార్టీ యువ నాయకులు ఈడిగ రాజేంద్ర గౌడ్,భువనేశ్వర్‌గౌడ్‌న ఆహ్వానం మేరకు రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ తనయుడు నంద్యాల జిల్లా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌ఖాన్,మాజీ మంఏరి కేఈ ప్రభాకర్ హజ్రై తాతలకు ప్రత్యేకంగా పూజలను నిర్వహించారు.తాతలను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతు ఉమ్మడి కర్నూల్ జిల్లాలోని కర్ణాటక ప్రాంతాల సరిహద్దులో ఉన్న ప్రసిద్ధ తాసతల దర్గాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను కల్పించడానికి కృషి చేస్తామన్నారు.ఉరసు ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఈడిగ గోవిందగౌడ్,తనయులు అన్నధాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారిణి సబిహా పర్వీన్,ఖలీల్,ఆహ్మద్,ఈఒ ఇమ్రాన్,ఇన్స్‌ఫేక్టర్ సోహేల్,టీడీపీ నాయకులు పంపాపతి,వీరన్నగౌడ్, అయ్యాళప్ప,నబిరసూల్,దర్గన్న,సర్దార్,బందప్ప,షాఫిర్‌ఖాన్ ,మల్లయ్య పాల్గొన్నారు.

**ఆదాయం పుల్..అభివృద్ధి నిల్ :** ఎల్లార్తి గ్రామంలో కొలువైన తాతల దర్గాలో ఆదాయం వస్తున్నా అభివృద్ధి చేయడంలో వక్ఫ్‌బోర్డు అధికారులు విఫలమవుతున్నారని ఉరసు ఉత్సవాలకు వచ్చిన భక్తులు విమర్శించారు. దర్గాల పరిసర ప్రాంతాల్లో టెంట్లును వేసుకుని విశ్రాంతి పోందే పరిస్థితి దర్గాలో ఏర్పడిందన్నారు.కనీస సౌకర్యాలను కల్పించలేకపోయారన్నారు.ప్రవేట్ రూమ్‌లను ఆశ్రయిస్తే వేలకు వేలు దంటుకుంటున్నారని చెప్పారు. ఈ విషయం గురించి పట్టించుకునే నాథడే కరువైయ్యారన్నారు.ఉరసు ఉత్సవాల ఏర్పాటుకు ఎంత వరకు డబ్బులు ఖర్చులు పెట్టారన్న విషయం వక్ఫ్‌బోర్డు అధికారులు చెప్పడంలేదని విమర్శలు వస్తున్నాయి.

## శ్రీశైల దసరా ఉత్సవాలకు ఆహ్వానం



దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను కలెక్టర్‌కు అందజేస్తున్న ఏఈఓ



కలెక్టర్‌కి పూలమొక్కను ఇచ్చి కలిసిన నూతన ఎస్పీ సునీల్ షెరాన్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీశైల క్షేత్రంలో వెలసిన శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన పత్రికను జిల్లా కలెక్టర్ రాజకుమారికి శ్రీశైల క్షేత్రం ఏఈఓ, అర్చకులు ఆశీర్వదించి అందజేశారు. అనంతరం క్షేత్రంలో జరిగే ఏర్పాట్ల గురించి కలెక్టర్‌కు వివరించారు. అలాగే ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ జిల్లా కలెక్టర్ రాజకుమారిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను కలిసి శాంతిభద్రతలపై చర్చించారు.

## న్యాయ సేవల పై పోటీలు



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో చట్టం దృష్టిలో అందరికి న్యాయ సహాయము అనే థీమ్‌పై పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లా డుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు జి కబర్ధి సూచనల మేరకు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ(ఎన్ఏఎల్ఎస్ఏ) చట్టం దృష్టిలో అందరికి న్యాయ సహాయము అనే ఏకీకృత థీమ్‌తో నేషనల్ ఫోటోగ్రఫీ, ఆర్ట్ షోకేస్‌ను ప్రారంభించిందన్నారు. కావున పౌరుల నుంచి విద్యా ర్థుల వరకు అలాగే న్యాయవాదులు, ప్యానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలెంటీర్‌లు ఈ అంశంపై ఫోటోగ్రఫీ, పెయింటింగ్, స్కెచ్ వీడియోలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అక్టోబరు 3వ తేదీలోగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కర్నూలు వారికి తమ నామినేషన్లను పంపాలని తెలిపారు.

## ప్రతి స్త్రీ పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉండాలి

### – సిడిపిఓ శంషాద్‌బేగం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ప్రతి స్త్రీ తన ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని, పౌష్టికాహారం ఉన్న ఆకుకూరలు, పండ్లు వంటివి తినాలని, ప్రతి కుటుంబం భాద్యత ఆ ఇంటి స్త్రీ పైనే ఆధారపడి ఉంటుందని వైద్యాధికారిణీలు హరిత, సుల్తానాలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జలదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆరోగ్య మరియు స్త్రీశిశు సంక్షేమశాఖ సంయుక్తంగా పోషణ మాసం, స్వస్థనారి...సుశక్తి పరివారి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ శంషద్‌బేగం మాట్లాడుతూ ప్రతి కుటుంబం బాధ్యత ఆ ఇంటి స్త్రీ పైనే ఆధారపడి ఉంటుందని, స్త్రీలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కావున ప్రతి మహిళ పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబాన్ని చూసుకోవాలన్నారు. ప్రతి మహిళ ముందస్తుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, డాక్టర్ హరిత, సుల్తానాలు తెలిపారు. జలదుర్గం సిహెచ్ ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, బీజేపి నాయకుడు మద్దిలేటినాయుడు, అంగన్‌వాడి టీచర్లు, ఆశావర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.



## దుర్గామాత నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

### – కమీషనర్ విశ్వనాథ్



**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగరంలో అక్టోబరు 2న జరుగనున్న దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన సంకల్‌బాగ్ వద్దనున్న దుర్గా ఘాట్‌ను పరిశీలించారు. అక్కడ వెంటనే పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని, ఘాట్ పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అలాగే రహదారులపై న్న విద్యుత్ దీపాలను మరమత్తులు చేసి వెలుగులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డా.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈ గంగాధర్, ఏఈ వైష్ణవి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ ఇచ్చి కుమార్తె ప్రాణాలు నిలబెట్టిన కన్న తల్లి

### – రక్తం గ్రూపులు వేరైనా విజయవంతంగా కిడ్నీ మార్పిడి

### – రాష్ట్రంలో తొలిసారి పిల్లలకు ఇలాంటి మార్పిడి

### – కిడ్నీ మార్పిడిలో సరికొత్త అధ్యాయం ప్రారంభించిన కిమ్స్ హాస్పిటల్




మాట్లాడుతున్న కిమ్స్ ఆసుపత్రి సిఓఓ డాక్టర్ సునీల్ సేపూరి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఆ పాప వయసు 12ఏళ్లు. ఆమెకు కిడ్నీ సమస్య ఏర్పడింది. 2024అక్టోబరు నెలలో సహస్ర అనే బాలిక కాళ్ల వాపులు, ముఖం వాపు, ఆకలి లేకపోవడం లాంటి సమస్యలతో వచ్చింది. తొలుత నంద్యాలలో చూపిస్తే కిడ్నీ వైఫల్యం అని చెప్పారు. అక్కడ మందులతో చికిత్స చేసినా ఫలితం లేకపోవడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు కిమ్స్ ఆసుపత్రికి పంపారు. తన కుమార్తె కష్టం చూసి ఆ తల్లి హృదయం తల్లడిల్లింది. తన కుమార్తె ప్రాణాలు కాపాడుకోవాలని తానే కిడ్నీ ఇచ్చేందుకు ఆమె సిద్ధమయ్యారు. సాధారణంగా కిడ్నీ మార్పిడి చేయాలంటే సమీప బంధువులే దానం చేయాలి, అందులోను రక్తం గ్రూపు ఒకటే అయి ఉండాలి, ఇంకా అనేక విషయాలు సరిపోవాలి. కానీ రాష్ట్రంలోనే తొలిసారిగా 12ఏళ్ల పాపకు దాత–గ్రహీతల రక్తం గ్రూపు ఒకటి కాకపోయినా విజయవంతంగా కిడ్నీ మార్పిడి చేసి కర్నూలు కిమ్స్ ఆసుపత్రి చరిత్ర సృష్టించిందని కిమ్స్ ఆసుపత్రి సిఓఓ డాక్టర్ సునీల్ సేపూరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిమ్స్ ఆసుపత్రిలో పాపకు ప్రత్యేకమైన డిసెన్సిటైజేషన్ ప్రోటోకాల్ అమలు చేశామని, ప్రమాదకరమైన యాంటీ బాడీలను తొలగించడానికి ప్లాస్మా మార్పిడి చేశామని అలాగే యాంటీ బాడీలు కొత్తగా ఉత్పత్తి కాకుండా మందులు వాడినట్లు తెలిపారు. శరీరంలో యాంటీ బాడీల స్థాయి తగ్గగానే విజయవంతంగా కిడ్నీ మార్పిడి చేశామన్నారు. ఈ వైద్య బృందంలో నెఫ్రాలజిస్ట్ డా.కె అనంతరావు, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్లు డా. ఉమామహేశ్వరరావు, డా.వై మనోజ్ కుమార్, డా. కార్తీక్, డా. పృథ్వీ, ఎనస్థీషియన్లు డా. బాలసుబ్రమణ్యం, డా. అక్తర్, డా. శృతి, డా. భువనేశ్వరి, డా. ఇందులు పాల్గొన్నారు. కిడ్నీ మార్పిడి అనంతరం పాప కిడ్నీ బ్రహ్మాండంగా పనిచేస్తుందన్నారు. సురక్షితమైన కిడ్నీ, కాలేయ మార్పిడిలు కిమ్స్ ఆసుపత్రిలోనే జరుగుతున్నాయన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన డిసిఎంఎస్ ఛైర్మెన్



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా నూతన కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డా.ఏ సిరిని డిసిఎంఎస్ ఛైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ డా.ఏ సిరిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి ఒక్కరూ మన ఆచారాలను పాటించాలి



భక్తులకు అన్నదానం చేస్తున్న హనుమంతరావు చౌదరి దంపతులు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రతిఒక్కరు మన ఆచారాలను తప్పక పాటించాలని హనుమాన్ కళా సమితి అధ్యక్షుడు పి హనుమంతరావు చౌదరి, కార్యదర్శి పి లక్ష్మీ పద్మాచౌదరిలు అన్నారు. శుక్రవారం రాజ్‌విహార్‌లోని అంబేద్కర్ భవనం వెనుక వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన వంశీకులు పితరులు, పితృవారోత్సవం సందర్భంగా మనం వారి పేరున ఏదైనా చేస్తే వారి ఆత్మకు శాంతి కలిగి మనల్ని ఆశీర్వదిస్తారన్నారు. ఏడాదికి ఒకసారి వచ్చే పితృవారోత్సవాలు సందర్భంగా భక్తులకు అన్నదానం చేసినట్లు తెలిపారు. మనకు మన పెద్దలు, వారసులు, పూర్వికులు నేర్పిన సంప్రదాయాలను మరిపోకుండా బావితరాలకు తెలియజేయాలన్నారు. అన్ని దానాల కన్న అన్నప్రసాదం చాలా గొప్పదని అన్నారు.

# ఫౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** బాలింతలు, గర్భవతులు అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే ఫౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ జగదీష్ చంద్రారెడ్డి, డాక్టర్ వెంకటరెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం గాజులపల్లె గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ, స్వశక్తి పరివార్ అబియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారులు ఉచిత వైద్య శిబిరం, అంగన్‌వాడీ సూపర్ వైజర్ కవిత ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు ఫౌష్టికాహారం విలువ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచించారు. మహిళలకు ఐసీడీఎస్ అందించి ఫౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు. ప్రజలకు బీసీ, షుగర్, క్యాన్సర్, తదితర జబ్బులకు పరీక్షలు నిర్వహించారు. అంగన్‌వాడీలు ఫౌష్టికాహారానికి సంబంధించి ఆకు కూరలు, కూరగాయలు, తదితర ఆహార పదార్థాలను ప్రదర్శనగా ఉంచి వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీహెచ్‌ఈవో హుసేన్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి



ఫౌష్టికాహార విలువను వివరిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవితి

# దస్తావేజు లేఖరుల సమస్యలను పరిష్కరించాలి



**ఆదోని, మేజర్ న్యూస్ :** దస్తావేజు లేఖరుల, స్టాంపు వెండర్ల సమస్యలను పరిష్కరించాలని దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు నాగరాజు, మల్లికార్జున, వెంకోబరావు స్వామి, వేణు, ప్రసాద్, ఎర్రిస్వామి, నజీర్ అహ్మద్, ఖాదర్‌బాషలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ దస్తావేజు లేఖరుల సంఘం పిలుపు మేరకు శుక్రవారం దుకాణాలను బంద్ చేసిన పెన్‌డౌన్ సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0లో ఉన్న సాంకేతిక లోపాలు ఆధార్ ఓటిపి, స్థానిక సంస్థల డేటా బేస్ ఆధారంగా, ఇంటి ఆస్తులు, రిజిస్ట్రేషన్లు, శాఖకు సంబంధించిన కార్డ్ ప్రైమ్ సాఫ్ట్‌వేర్‌లోని సాంకేతిక లోపాలను అరికట్టాలని, అటు ప్రజలు, ఇటు దస్తావేజు లేఖర్లు సమయాన్ని వృథా చేయకుండా విధానాల్లో మార్పు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లే ఖర్లు నరసింగ ప్ప, శశి, ప్రతాప్‌రెడ్డి, గుల్జర్ అహ్మద్, అప్సర్ అహ్మద్, శివశంకరయ్య స్వామి, శివన్న, కుబేర్, జ్ఞానేష్, రాజేష్, చంద్ర, మహేంద్ర, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈఓ

## మధ్యాహ్న భోజనం తనిఖీ,మౌలిక వసతులపై ఆరా



**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** బండి ఆత్మకూరు మోడల్ స్కూల్ ను జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలవల్ల పాఠశాల ఆవరణంలో వరద ప్రభావ ప్రాంతాన్ని శుక్రవారం ఆయన పరిశీలించడం విశేషం. పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ అసంపూర్తిగా ఉండటం ,అధిక వర్షాలు పడితే పాఠశాలలో విద్యార్థులకు కలుగుతున్న అసౌకర్యాలు గురించి ఆరా తీశారు. అనంతరం పాఠశాలలో ఎస్ఏమ1 ,ఎస్ ఏ %-%2 కు సంబంధించిన అసెస్మెంట్ పుస్తకాలను ఆయన తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతంపై ఆరా తీశారు. సి గ్రేడ్ డి గ్రేడ్ లో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగుపరిచి వారిని ఏ బి గ్రేడ్లకు తీసుకొని వచ్చే విధంగా పాఠశాల సిబ్బంది కృషి చేయాలని డిఇఓ సూచించారు. రాబోవు సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణత 100 శాతానికి పెంచే విధంగా కళాశాల సిబ్బంది కృషి చేయాలని కూడా సూచించారు. మోడల్ స్కూల్ లో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన ఆహార పదార్థాలను జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి పరిశీలించారు. వంటశాలలో వండిన పప్పు సాంబారును డీఈఓ స్వయంగా పరిశీలించి రుచి చూశారు. ఆహార పదార్థాలు రుచిగా ఉన్నాయి అంటూ వంట చేస్తున్న మహిళలను ఆయన మెచ్చుకున్నారు. వంటకు సంబంధించి ప్రత్యేక గదిని ఏర్పాటు చేశారా అంటూ ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ఇక ఇక్కడ వంట మనుషులకు ప్రత్యేకంగా వంటగది అంటూ లేదని కెమిస్ట్రీకి సంబంధించిన తరగతిని వంటగదిగా వాడుకుంటూ ఉన్నారని ప్రిన్సిపాల్ డి ఈ ఓ కు వివరించారు. దాదాపు రెండున్నర గంటలు పాఠశాలలో గడిపిన జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి అటు ఆదర్శ పాఠశాల సిబ్బందికి వంట చేస్తున్న మహిళలకు ప్రత్యేకంగా కితాబునిచ్చారు.

# విద్యార్థులకు గణిత మెటీరియల్ పంపిణీ



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్:** మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి మోడల్ స్కూలులో పదవ తరగతి చదువుతున్న 60మంది విద్యార్థులకు గణితం మెటీరియల్ ప్రిన్సిపల్ ఆశోక్ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యుటిఎఫ్ సంఘం ఆధ్వర్యంలో తయారు చేసిన మెటీరియల్‌ను గణిత ఉపాధ్యాయుడు మంజునాథ్ కొనుగోలు చేసి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. మెటీరియల్ విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే రీతిలో ఉందని తెలిపారు. పేద విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, వైష్ణవి, సోమలింగం, విద్యార్థులు పాల్గొన్నారు.

# దసరా నవరాత్రులకు సిద్ధమౌతున్న గాయత్రీ శక్తిపీఠం



**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** పట్టణ సమీపంలోని 44వ నెంబర్ జాతీయ రహదారి సమీపాన వెలసిన శ్రీభువన గాయత్రి మాత ఆలయంలో ప్రతి సంవత్సరం దసరా నవ రాత్రులు శ్రీభువన గాయత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. ఈ సంవత్సరం కూడా దసరా పండుగను పురస్కరించుకొని ఈనెల 22వ తేది నుండి అక్టోబర్2వ తేది వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని, నవరాత్రుల రోజులు వెల్దుర్తి గాయత్రి శక్తిపీఠం ఆలయంలో ఉచితంగా గాయత్రీ హోమాలు జరుగుతాయని కావున భక్తులు ఈ గాయత్రి యజ్ఞం కార్యక్రమాలలో సాంప్రదాయ దుస్తులలో పాల్గొని అమ్మవారి ఆలయ నిర్వహకులు బాలకృష్ణ స్వామి, జూలకంటి రఘునాథ్‌రెడ్డి, సరోజ, ఐరన్‌షాపు రాము, రమణాచలం, హరినాథ్‌ఆచారిలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మున్సిపల్ ఉపాధ్యాయుల పీఎఫ్ మొత్తాన్ని జమ చేయాలి – ఏపీ ఎంటీఎఫ్



**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ ఉపాధ్యా యుల పీఎఫ్ మొత్తాన్ని వారి వ్యక్తిగత ఖాతాలకు బదిలీ చేయాలని ఏపీ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దస్తగిరి, నాగశేషులు అన్నారు. శుక్రవారం ఏపీ ఎంటీఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఉపాధ్యాయుల పీఎఫ్ మొత్తాన్ని జమ చేయాలని కోరుతూ మున్సిపల్ కమీసనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల డ్రాయింగ్ అధికారాలు విద్యా శాఖకు అప్పగించినందున మున్సిపల్ ఉపాధ్యాయుల పీఎఫ్ మొత్తాన్ని ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాలకు జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ శాఖ అధ్యక్షుడు దేవేంద్రుడు, గౌరవాధ్యక్షులు వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు శివకుమార్, రవికుమార్, ఆనంద్, ఈశ్వరరెడ్డి, పాల్గొన్నారు.

# శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు




**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** జిల్లాలో శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సునీల్ షెరాన్ అన్నారు. శుక్రవారం ఆయన నియోజకవర్గంలోని సిరివెళ్ల సర్కిల్ కార్యాలయాన్ని, ఆళ్ల గడ్డ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని, పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన డిఎస్పి ప్రమోద్ కుమార్, రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, ఎస్సై లతో సమావేశమయ్యారు. గత నెలలో జరిగిన కేసుల వివరాల గురించి ఆరా తీశారు. పలు రికార్డులను కూడా ఆయన పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టాక మొద టి సందర్శన ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ లోనే చేయడం జరిగిం దన్నారు. తాను మొట్టమొదట శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. జాతీయ రహదారి ఉన్న ప్రాంతం కావున ట్రాఫిక్ రూల్స్ పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ ఆంక్షలు ఉల్లంఘించిన వారిపై తనిఖీలు ఉంటాయని వారిపై చలనాలు వసూలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. అన్యాయం జరిగితే ప్రజలు నిర్భయంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. జిల్లాలో సైబర్ క్రైమ్ కేసులు ఎక్కువ అవుతున్నాయని ఈ సైబర్ క్రైమ్ నేరాలపై కళాశాలలో, పాఠశాలల్లో, ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని మీడియా సహకరించాలన్నారు.

# స్టేట్ రాపిడ్ బ్రిడ్జిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఎల్ కె ఆర్ విద్యార్థుల ప్రతిభ



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ఏపీ స్టేట్ రాపిడ్ బ్రిడ్జిస్ ఛాంపియన్షిప్ పోటీలలో ఎల్ కె ఆర్ స్కూల్ విద్యార్థుల అత్యద్భుత ప్రతిభ చూపారు. ఈనెల 13,14 తేదీలలో రామకృష్ణ డిగ్రీ కళాశాలలో జరిగిన ఏపీ స్టేట్ రాపిడ్ బ్రిడ్జిస్ ఛాంపియన్షిప్ పోటీలలో ఎల్ కె ఆర్ స్కూలు విద్యార్థులు అనీస్ రుద్ర మరియు జయ కార్తికేయ తిరుగులేని ప్రతిభ కనబరిచి బహుమతులు మరియు పతకాలు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు పాఠశాల ప్రిన్సిపల్ కోటి నాగేశ్వరరావు మరియు ఏవో రమణ విద్యార్థులను అభినందించారు.

# స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము



**సంజామలమేజర్,న్యూస్ః** మండల పరిధిలోని ఆల్వకొండ, ముక్కమల్ల, ముదిగేడు, కమలపురి, ఆయుశ్మాన్ ఆరోగ్య మందిరాలలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివశంకరుడు ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలకు రక్తపోటు, మధుమోహం, క్షయవ్యాధి, నోటి క్యాన్సర్, దుమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులకు స్క్రీనింగ్ చేశారు. గర్భవతులకు పౌష్టికాహారం అందజేసి వారికి రక్తహీనత రాకుండా ఎటువంటి ఆహారం తీసుకోవాలో అనే విషయంపై అవగాహన కల్పించారు. 143 మంది వచ్చిన వ్యాధిగ్రస్తులకు బిపి, షుగర్ టెస్టులు నిర్వహించి వారికి మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు స్వస్త్ నారీ సశక్తి అభియాన్ అనే పథకం కింద మహిళల ఆరోగ్యం బలమైన కుటుంబం అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వంతో మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. మహిళలకు అసంక్రమిత వ్యాధుల వల్ల జరుగుతున్న నష్టనివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కుటుంబంలో ముఖ్యంగా స్త్రీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివశంకరుడు, యునాని వైద్యులు డాక్టర్ గోకారి, డిప్యూటీ హెల్త్ ఎడ్యూకేషన్ ఆఫీసర్ నారాయణదాసు, సూపర్‌వైజర్ పుల్లయ్య, సి.హెచ్.ఓ తేజ, ఆరోగ్య కార్యకర్త మాణిక్యమ్మ, ఆశా కార్యకర్తలు, ఎ.ఎన్.ఎంలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

శనివారం | 20 సెప్టెంబరు 2025

## టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లు పంపిణీ




**నంద్యాలటౌన్,మేజర్‌న్యూస్:** ప్రధాన మంత్రి టి. బి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రామ్ లో భాగంగా జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ శారదబాయి ఆధ్వర్యంలో రామకృష్ణ డిగ్రీ కాలేజీ అధినేత డాక్టర్ జి.రామకృష్ణరెడ్డి నిక్షయ్ మిత్రా గా నమోదు చేసుకొని, నంద్యాల పట్టణంలో నివసించే 20 మంది క్షయ వ్యాధి గ్రస్తులకు 6 నెలలు పాటు పోషకాహారకిట్లు ఇచ్చుటకు దత్తత చేసుకోవడంజరిగిందన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో 20 మందిక్షయ వ్యాధిగ్రస్థులకు రామకృష్ణ డిగ్రీ కళాశాల అధినేత రామక్రిష్ణ రెడ్డి మరియు కళాశాలప్రిన్సిపాల సుబ్బయ్య చేతుల మీదుగా మొదటి విడత పోషకాహార కిట్లు పంపిణీ చేయడంజరిగింది. ఈ సందర్భంగా జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ శారద బాయి మాట్లాడుతూఇంకా జిల్లాలో 700 మంది దాకా క్షయవ్యాధిగ్రస్తులున్నారు, కావున దాతలు ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు, ఎన్జీవోస్, విద్యాసంస్థలు, ఉద్యోగస్థులు మరియు ప్రజలు స్వచ్ఛందంగాముందుకొచ్చి, నిక్షయ్ మిత్ర లుగా నమోదు చేసుకొని, క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని,ఒకరికి 500/బిలు విలువ చేసే పోషకాహార కిట్లు 6 నెలలపాటు ఇచ్చి క్షయనివారణలోభాగస్వాములు కావాలని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఎన్ఎమ్ఓ డాక్టర్‌తేజస్విని, పీపీఎంఎన్. నాగార్జున రెడ్డి,టీబీ క్లినిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పాములపాడు,మేజర్‌న్యూస్ :** పాములపాడు గ్రామంలో శుక్రవారం రాయలసీమ ప్రముఖ నేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జిల్లా టెలికాం అడ్వైజర్, టీడీపీ యువ నాయకుడు కురువ రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ కురువ వెంకటేశ్వర్లుతో పాటు నారాయణ, అన్వర్, వెంకటస్వామి, ఈశ్వర్, బీరయ్య, సునీల్, ఆలీ, నాగరాజు, షేక్షావలి, మల్లి, అశోక్, శివ, నాగస్వామి తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఉద్యానపంటలపై రైతుల అవగాహన కల్పించండి.. పిడి

### ఫీల్డ్ అసిస్టెంట్స్ ఎరువు గుంతలు త్వరితగతిన పూర్తి చేయాలి

**మిడుతూరు,మేజర్ న్యూస్:** మిడుతూరు మం డల రైతులు పండ్ల తోటలు సాగు చేసేందు కు ప్రోత్సహించాలని జిల్లా నీటి యాజమా న్యసంస్థపీడీ సూర్యనారాయణరావు కోరా రు. శుక్రవారం ఎన్ ఆర్ జీఎస్ ఏపీవో నాగమ్మతో కలిసి మండలంలోని రోల్లపా డు తలముడిపి, మిడుతూరు గ్రామాల్లో పర్యటించారు.రోల్లపాడులో గోకులం షెడ్డు నీటి కుంటలు, మరియు ఎరువు గుంతలు ఉపాధి పనులు పరిశీ లించారు. తలముడిపి గ్రామంలో రైతు పండ్ల తోటలను పరిశీలించారు. పంట సాగు చేసే వచ్చే ఆదాయానికి రెట్టింపుఆదాయం పండ్ల తోటల సాగులో ఉంటుందన్నారు. రైతులు హార్టికల్చర్ పై రైతులు దృష్టి సారించాలని, సూచించారు ఎన్ఆర్ జి యస్ సిబ్బంది ఎరువు గుంతలు పై ప్రత్యేక దృష్టి సారించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు ప్రత్యేక సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దశరథ రామయ్య ఏపీవో నాగమ్మ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్స్ రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తపై తిక్కారెడ్డి వర్గీయులు దాడి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని నౌలకల్ గ్రామానికి చెందిన సద్దాం హుస్సేన్ స్థలాన్ని టిడిపికి చెందిన తిక్కారెడ్డి వర్గీయుల కబ్జా చేసి దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేసుకొని నాపై మూకుమ్మడిగా దాడి చేసి గాయ పరిచార నిబాధితుడుసద్దాంహుస్సేన్ ఆరోపించారు. అంతేకాకుండా భూవివాధంపై తనకు ఇంజెక్షన్ ఆర్డర్ కోర్టులో కేసు ఉన్నప్పటికీ తనపై దాడి చేయడం జరిగిందన్నారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని ఆయన పోలీసు అధికారులను కోరారు. అలాగే నేను ప్రస్తుతం ఆదోని జిఎహెచ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ట్లు తెలిపారు.

## శ్రీశైలం బోర్డు ఛైర్మెన్‌కుశుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు



రామేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న బిజేపి నాయకులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** శ్రీశైలం బోర్డు ఛైర్మెన్ నియమితులైన పోటుకుంట రమేష్‌నాయుడుకి బనగానపల్లె బిజేపి నాయకుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి భారతీయ జనతాపార్టీలో అనేక బాధ్యతలు నిర్వహించి సిద్ధాంతం కోసం నిరంతరం కృషి చేసిన నిజాయితీ గల నాయకులని అలాంటి వ్యక్తికి శ్రీశైలం మల్లన్నకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులకు , ఎన్.డి.ఎ కూటమి ప్రభుత్వానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రమేష్‌నాయుడు భవిష్యత్తులో మల్లన్న దేవస్థానం అభివృద్ధి చెందడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ బనగానపల్లె రామేశ్వరస్వామి దేవస్థానం నందు మండల ఇంచార్జి బచ్చుశరత్‌చంద్ర కుమార్ ఆధ్వర్యంలో బనగానపల్లె మండల అధ్యక్షులు యాదగిరి, రూరల్ అధ్యక్షుడు హరిక్రిష్ణగౌడ్, కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు రామసుబ్బయ్య, శివప్రసాద్, మల్లికార్జున, రాజేష్ కుమార్, రవి కుమార్‌లు ప్రత్యేక పూజలు చేశారు.

## యువకుడి లైంగిక వేధింపులతో వివాహిత ఆత్మహత్యా యత్నం



మహిళ నుంచి వివరాల సేకరిస్తున్న పోలీసులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** యువకుడు లైగికంగా వేధిస్తున్నాడని ఓ వివాహిత ఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెలితే మండల పరిధిలోని సిద్దపల్లె గ్రామం యాదవ కులానికి చెందిన ఓ వివాహిత మహిళను అదె గ్రామానికి చెందిన మాజి సర్పంచ్ కుమారుడు వెంకటేశ్వర రెడ్డి అనే యువకుడు లైగికంగా వేధిస్తున్నాడని మహిళ తెలిపింది. గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ మహిలను అడ్డగించి లైగింక వేధిస్తున్నట్లు మహిళ పోలీసులకు వివరించిదింది. మేము గ్రామంలో అగ్రకులానికి చెందిన వారము, పెద్ద నాయకులమని తనకు సెల్‌ఫోన్ ఇచ్చి మాట్లాడాలని, గత ఆరు నెలలుగా లైగింక వేధింపులకు గురి చేస్తున్నాడని, అటు భర్తకు, ఇటు కుటుంబ సభ్యులకు చెప్పుకోలే నరకయాతన అనుభవించానని మహిళ ఆవేదన వ్యక్తం చేస్తుంది. నీళ్ళకు వెళ్ళిన అక్కడకి రావడం , తనను వెంటాడుతూ లైంగిక వేధించే వాడని, తనకు సహకరించక పోతే నీ భర్త, పిల్లల గతి వేరేలా ఉటుందని బజారున పడాతారని మహిళను బెదిరించినట్లు చెబుతుంది. నేను అలాంటిదాన్ని కాదని ఎంత చెప్పినా వినకుండా రాత్రి సమయంలో ఇంటి వద్దకు వచ్చి నామాట వినాలని లైగికంగా వేధించాడని ఈ విషయాన్ని తన మామకు చెప్పానని, ఏమి జరుగుతోందని భయభ్రాంతులకు గురై ధైర్యం చాలక దిక్కుతోచని స్థితిలో గురువారం రాత్రి ఫెనాయిల్ తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు మహిళ తన ఆవేదన వ్యక్తం చేసింది. మహిళ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థుల కష్టాలపై అధికారుల మౌనం



పాఠశాల గదిలో వర్షపునీరు పడే విధంగా ఉన్న కిటికీ దృశ్యం



పరదాలు కట్టుకొని విద్యార్థులు భోజనాలు చేస్తున్న పాఠశాల గది దృశ్యం

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నేషనల్ హైవే విస్తరణలో కూల్చివేయడం జరిగింది. అయితే కొత్త భవన నిర్మాణానికి నేషనల్ హైవే అధికారులు డబ్బులు చెల్లించిన అధికారులు నిర్లక్ష్యంతో కొత్త పాఠశాలను నిర్మించకపోవడంతో పాఠశాలలో చదువు కొనసాగిస్తున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా మారిందని,రుద్రవరం ప్రభుత్వ పాఠశాల దుస్థితి వర్ణాతీతం అని విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే..పాములపాడు మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గత 22 నెలల క్రితం నేషనల్ హైవే విస్తరణలో భాగంగా పాఠశాల భవనం కూల్చివేయబడిందని తెలిపారు. నేషనల్ హైవే అధికారులు కొత్త భవన నిర్మాణానికి డబ్బులు కూడా చెల్లించడం జరిగిందని తెలిపారు.నేషనల్ హైవే అధికారులు కొత్త భవన నిర్మాణానికి డబ్బులు చెల్లించిన ప్పటికి అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ కొత్త భవనాన్ని నిర్మించకపోవడంతోపాఠశాలలో విద్యనభ్యసిస్తున్న చిన్నారులు మౌళిక వసతులు లేక ..చదువుకోవడానికి తరగతి గదులు లేక కష్టతరంగా తమ చదువు కొనసాగిస్తున్నారని తెలిపారు. గ్రామంలో కూల్చబడిన ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుతం 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు 53 మంది విద్యార్థులు ఉన్నారని, పాఠశాలను కూల్చివేయడంతో పాఠశాలలో చదువుతున్న 53 మంది విద్యార్థులు ఒకే గదిలో పాఠాలు నేర్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. వర్షాకాలం కావడంతో గది పైకప్పు నుండి చినుకులు జారిపడుతున్నాయని, విద్యార్థుల బ్యాగులు తడుస్తున్నాయని, అలాగే వర్షం పడినప్పుడల్లా కిటికీల గుండా నీరు లోపలికి వచ్చి చిన్నారులపై జారిపడుతున్నాయని,భోజనానికి గదులు లేకపోవడంతో విద్యార్థులు ఆరుబయటే, పారదాల వెనుక కూర్చొని భోజనం చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులువాపోతున్నారు.ఇంత జరుగుతున్న విద్యార్థులు ఇబ్బందులు ఎదురుకుంటున్న ఇప్పటివరకు ఎలాంటి అధికారి పాఠశాల పరిస్థితిని పరిశీలించలేదని,అధికారుల నిర్లక్ష్యంతో జరగరానిది ఏదైనా జరిగితే విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయని,దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లి దండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఎమ్మెల్యే హెచ్చరించిన మారని అధికారుల తీరు :** నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య పాఠశాల నిర్మాణంపై అధికారులను ఇప్పటికే హెచ్చరించారని, అయినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని పిల్లలు ఇలా ప్రాణాలకు తెగించి చదవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

**ప్రజలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తూ :** "సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

**ఎంఈఓ బాలాజీ నాయక్ వివరణ :** పాఠశాల నిర్మాణానికి రూ.64 లక్షలు మంజూరు అయి ఉన్నాయని, గ్రామస్తులు స్థలాలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదని తెలిపారు. సమస్యను ఎమ్మెల్యే గిత్త జయ సూర్య దృష్టికి తీసుకు వెళ్ళామని, గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే జయసూర్య హామీ ఇచ్చినట్లు ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారు.

## జిల్లా స్థాయి బీవీ స్మరక క్రికెట్ టోర్నమెంట్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** నవరాత్రులు, దసర పర్వదినం ను పురస్కరించుకొని మండల కేంద్రమైన గోనెగండ్లలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు టీడీపీ నాయకులు నిర్వాహకులు రవే ష్నాయుడు, జిలానిబాషా, రాంపురం రఫీక్, తెలిపారు. వారు మాట్లాడుతూ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్కు మాజీ మంత్రి దివంగత నేత బీవీ మోహన్రెడ్డి స్మరకార్థం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రధమ బహుమతి రూ.30,000, రెండవ బహుమతి రూ.20,000, ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనే జట్లు 22వ తేది లోపు ప్రవేశరుసుము రూ.1000 చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు. ఇతర వివరాలకు 7013297759, 8142384021 లను సంప్రదించాతు నికోరారు. ఈ కార్యక్రమంలో ఐరన్బండ బాషా, సందీప్నాయుడు, జయపాల్, రవి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



ఆదోని డివిజన్‌ను జిల్లాగా

## వెంటనే ప్రకటించాలి

**– ప్రజాసంఘాలు, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు**

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని డివిజన్ ను జిల్లాగా పకటించాలని ఆదోని జిల్లా సాధన కమిటీ నాయకులు కోదండ, వాల్మీకి దస్తగిరి నాయుడు, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అనంత మంగళ ఆంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఆదోని జిల్లాగా ఏర్పడితే ఆదోని డివిజన్ ఎంతో అభివృద్ధి అవుతుంది, విద్య ఉద్యోగ, వైద్యం, పరిశ్రమలు, ప్రాజెక్టులు నూతనంగా ఏర్పాటు అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో వనరుల సమృద్ధిగా ఉన్నాయి. ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లను కోరుతున్నాము.

APPSC, TGPSC Group-1, 2, DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

# ధన్‌ఖడ్ రాజీనామా

**14వ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి 21-07-2025న రాజీనామా చేశారు. రెండేళ్ల పదవీకాలం ఉన్నా ఆయన పదవి నుంచి వైదొలగటం సంచలనం సృష్టించింది. రాజ్యసభ చైర్మన్ కూడా ఐన ఉపరాష్ట్రపతి తన పదవీ కాలానికి ముందే రాజీనామా చేయటం స్వతంత్ర భారత చరిత్రలో ఇది మూడోసారి. ఈ వివరాలు తెలుసుకుందాం...**

ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ 21-07-2025న రాజీనామా చేశారు. రాజ్యసభ చైర్మన్ హోదాలో పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలి రోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన రాత్రికల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాలవల్లే తాను పదవి నుంచి వైదొలగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. రాజ్యసభ సమావేశాలను ప్రస్తుతానికి డిప్యూటీ చైర్మన్‌గా ఉన్న జేడీయూ నేత హరివంశ్ నడిపించుతున్నారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు 10 వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు.

**స్వతంత్ర భారత చరిత్రలో మూడో వ్యక్తి..**

స్వతంత్ర భారత చరిత్రలో ఉప రాష్ట్రపతి పదవిలో ఉండి పదవీకాలం ముగియకముందే రాజీనామా చేసిన వారిలో ధన్‌ఖడ్ మూడో వారు. అంతకుముందు ఇద్దరు రాజీనామా చేశారు. వారిలో వి.వి.గిరి రాష్ట్రపతి పదవికి పోటీ చేయడం కోసం రాజీనామా చేశారు. రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన భైరాన్‌సింగ్ షెకావత్ తన పదవీ కాలానికి నెల ముందుగా రాజీనామా చేశారు.

- రాజ్యాంగంలోని 67(ఎ) ప్రకారం ఆయన రాజీనామా చేశారు.
- అధ్యక్షులుగా ఎన్నికయ్యాక ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్.నారాయణన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు.
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 68వ నిబంధన ప్రకారం ఉపరాష్ట్రపతి రాజీనామా చేసినా, మరణించినా, ఇతర కారణాల వలన ఖాళీ అయిన వెంటనే ఎన్నికలు జరగాల్సి ఉంది.
- ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వారు మిగిలిన కాలానికి కాకుండ ఐదేళ్ల వరకు పదవిలో ఉంటారు.
- ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయిన 60 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలి.

**భారత ఉపరాష్ట్రపతి– రాజ్యాంగ నిబంధనలు**

- **ఆర్టికల్ 63** – భారత ఉపరాష్ట్రపతి ఉంటారు
- **ఆర్టికల్ 64** – ఉపరాష్ట్రపతి మరే ఇతర వేతనంతో కూడిన పదవిని నిర్వహించరాదు మరియు కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ యొక్క వాస్తవిక చైర్మన్ గా పనిచేస్తారు.
- **ఆర్టికల్ 65** – కార్యాలయంలో స్వల్ప ఖాళీలు ఉన్నప్పుడు లేదా లేదా రాష్ట్రపతి లేనప్పుడు, ఉపరాష్ట్రపతి తన కోసం భర్తీ చేస్తారు
- **ఆర్టికల్ 66** – పార్లమెంటు ఉభయ సభల ప్రతినిధులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఉపరాష్ట్రపతి ప్రతినిధుల సభలో గానీ, ఏ రాష్ట్ర శాసనసభలో గానీ పనిచేయడానికి అనుమతి లేదు.
- **ఆర్టికల్ 67** – నియమితులైన నాటి నుంచి ఉపరాష్ట్రపతి పదవిలో అయిదేళ్ల పాటు ఉండాలి.
- **ఆర్టికల్ 68** – పదవీకాలం ముగియకముందే ఉపరాష్ట్రపతి పదవీకాలం ముగియడంతో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు ఓటింగ్ నిర్వహించాలి.
- ఉప రాష్ట్రపతి మరణం, రాజీనామా లేదా తొలగింపుతో మిగిలిపోయిన ఖాళీలను భర్తీ చేయడానికి వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలి.
- **ఆర్టికల్ 69**– ఉపరాష్ట్రపతి రాష్ట్రపతి ముందు లేదా ఆ హోదాలో తాను నామినేట్ చేసిన వ్యక్తి ముందు ప్రమాణం చేయాలి.
- **ఆర్టికల్ 70**– ఇతర అత్యవసర పరిస్థితుల్లో రాష్ట్రపతి విధులు నిర్వర్తిస్తారు.





**ఉపాధ్యక్షుడి గురించి వివరాలు**

- దేశంలో ఇప్పటిదాకా 16 సార్లు ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరగగా నాలుగు సార్లే ఏకగ్రీవమైంది.
- ఏకగ్రీవంగా ఎన్నికైన ఉపరాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాథక్, మహ్మద్ హిదాయతుల్లా, శంకర్ దయాళ్ శర్మ,
- అత్యధిక కాలం పనిచేసిన ఉపరాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, మహ్మద్ అన్సారీ – 10 సంవత్సరాలు
- రెండు సార్లు రాష్ట్రపతులుగా పనిచేసినది సర్వేపల్లి రాధాకృష్ణన్, మహ్మద్ అన్సారీ
- అతి తక్కువ కాలం పనిచేసిన రాష్ట్రపతి వివిగిరి 1 సంవత్సరం 355 రోజులు
- తొలి దళిత ఉపరాష్ట్రపతి కెఆర్.నారాయణన్
- ఉపరాష్ట్రపదవి నిర్వహించి రాష్ట్రపతి పదవికి పోటీ చేసి ఓడిపోయిన ఏకైక వ్యక్తి భైరాన్ సింగ్ షెకావత్
- పదవికి తొలి సారిగా రాజీనామ చేసిన ఉపరాష్ట్రపతి – వి.వి.గిరి
- ఉపరాష్ట్రపతి పదవికి పదవీకాలంలో రాజీనామా చేసినది– వి.వి.గిరి, భైరాన్ సింగ్ షెకావత్, జగదీప్ ధన్‌ఖడ్

**ఉపరాష్ట్రపతిగా పనిచేసి రాష్ట్రపతులుగా పనిచేసిన వారు**

సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, వి.వి.గిరి, ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్.నారాయణన్.

- స్వాతంత్ర్యానంతరం జన్మించిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్
- పదవీకాలంలో మరణించిన ఉపరాష్ట్రపతి కృష్ణకాంత్
- అధ్యక్షులుగా ఎన్నికయ్యాక ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్.నారాయణన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు.
- రాజ్యసభలో నామినేటెడ్ సభ్యులకు ఓటు హక్కు ఉంటుంది.

**ఉపరాష్ట్రపతి ఎన్నిక విధానం**

- పార్లమెంట్ ఉభయసభలో సభ్యులు ఉపరాష్ట్రపతిని ఎన్నుకొంటారు.
- లోక్‌సభలో ప్రస్తుతం 542 మంది సభ్యులున్నారు. పశ్చిమ బెంగాల్ లోని బసీర్ హాట్ సీటు ఖాళీగా ఉన్నది.
- రాజ్యసభలో 240 మంది ఉన్నారు. 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

**పార్లమెంట్ సభ్యుల వివరాలు**

లోక్‌సభ ప్రస్తుత సభ్యుల సంఖ్య 543. రాజ్యసభలో గరిష్టంగా 250 మంది సభ్యులు ఉంటారు, కానీ ప్రస్తుత సభ్యుల సంఖ్య 245. వీరిలో 233 మంది రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు, మరియు 12 మంది రాష్ట్రపతి నామినేట్ చేయబడతారు.

- లోక్‌సభలో గరిష్ట బలం– 550 (రాష్ట్రాల నుండి 530, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 20)
- ఎన్నుకోబడిన సభ్యులు 543

**రాజ్యసభలో ప్రస్తుత బలబలాలు**

- ఎన్డీయే 133, ఇండియా కూటమి 78, ఇతరులు 29, ఖాళీలు 5

**లోకేసభలో సభలో ప్రస్తుత బలబలాలు**

- ఎన్డీయే 293, ఇండియా కూటమి 234, ఇతరులు 15, ఖాళీలు 1
- నలుగురు నామినేటెడ్ సభ్యులతో కలిపి ఉభయ సభల మొత్తం సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మొత్తంగా 422 మంది సభ్యులు ఎన్డీయేకు అనుకూలంగా ఉన్నారు. అంటే నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే అభ్యర్థి ఎన్నిక లాంఛనమే.

**ఉపరాష్ట్రపతులుగా పనిచేసిన వ్యక్తుల వివరాలు**

| ఉపరాష్ట్రపతి | రాష్ట్రం | పదవీకాలం | పోటీ అభ్యర్థి |
|---|---|---|---|
| 1. సర్వేపల్లి రాధాకృష్ణన్ | తమిళనాడు | 1952-1962 | ఏకగ్రీవం |
| 2. జాకీర్ హుస్సేన్ | ఆంధ్రప్రదేశ్ | 1962-1967 | ఎన్.సి.సమంత్సిన్హార్ |
| 3. వివి.గిరి | ఒడిశా | 1967-1969 | మహ్మమద్ హబీబ్ |
| 4. గోపాల్ స్వరూప్ పాథక్ | ఉత్తర ప్రదేశ్ | 1969-1974 | ఏకగ్రీవం |
| 5. బి.డి.జెట | కర్ణాటక | 1974-1979 | నిరల్ ఎనెమ్ హోరో |
| 6. మహ్మమద్ హిదాయితుల్లా | మధ్యప్రదేశ్ | 1979-1984 | ఏకగ్రీవం |
| 7. రామస్వామి వెంకట్రామన్ | తమిళనాడు | 1984-1987 | బిసి కాంబ్లే |
| 8. శంకర్ దయాళ్ శర్మ | మధ్యప్రదేశ్ | 1987-1992 | ఏకగ్రీవం |
| 9. కె.ఆర్.నారాయణన్ | కేరళ | 1992-1997 | కాకా జోగిందర్ సింగ్ |
| 10. కృష్ణకాంత్ | పంజాబ్ | 1997-2022 | సుర్జీత్‌సింగ్ బర్నాల్ |
| 11. భైరాన్ సింగ్ షెకావత్ | రాజస్థాన్ | 2002-2007 | సుశీల్ కుమార్ సిందే |
| 12. మహ్మద్ అన్సారీ | పశ్చిమబెంగాల్ | 2007-2012 | నజ్మా హెప్తుల్లా |
| మహ్మద్ అన్సారీ | | 2012-2017 | జశ్వంత్ సింగ్ |
| 13. వెంకయ్య నాయుడు | ఆంధ్రప్రదేశ్ | 2017-2022 | గోపాల కృష్ణ గాంధీ |
| 14. జగదీప్ ధన్‌ఖడ్ | రాజస్థాన్ | 2022-2025 | మార్గరెట్ అల్వా |

**జగదీప్ ధన్‌ఖడ్ రాజకీయ ప్రస్థానం**

- **జననం :** మే18,1951న రాజస్థాన్‌లోని ఝుంఝును జిల్లాలోని కితానా గ్రామంలో హిందూ రాజస్థానీ కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గోకల్‌చంద్, కేసరీ దేవి.
- 1979లో రాజస్థాన్‌హైకోర్టులో లాయర్‌గా చేరిక
- 9వ లోక్‌సభ సభ్యుడిగా 1989–91 ఎన్నిక
- 1989లో జనతాదళ్ ఎంపిగా ఎన్నిక
- చంద్రశేఖర్ కేబినెట్‌లో పార్లమెంట్ వ్యవహారాల సహాయమంత్రిగా పని చేశారు.(1990–91)
- రాజస్థాన్ రాష్ట్ర శాసనసభ (1993–98) కు అజ్మీర్ కిషన్‌ఘడ్ నియోజకవర్గం నుండి శాసన సభ్యుడిగా ఎన్నిక.
- 2003లో బిజెపిలో చేరిక
- 2019–22 పశ్చిమ బెంగాల్ గవర్నర్ గా నియామకం.



అనంతారపు కృష్ణయ్య, డైరెక్టర్
శ్రీ సాయి కోచింగ్ సెంటర్, కోదాడ, సూర్యాపేట (జిల్లా),
99487 50605

**శ్రీదాశరథి కృష్ణమాచార్య అవార్డు**

ప్రతిష్ఠాత్మక శ్రీదాశరథి కృష్ణమాచార్య అవార్డును 2025 సంవత్సరానికి ప్రముఖ కవి, వ్యాసకర్త అన్నవరం దేవేందర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జులై 22న దాశరథి జయంతి సందర్భంగా ప్రభుత్వం ఈ సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేస్తోంది. ఈ అవార్డును సాహిత్యరంగంలో విశేష సేవలు అందించిన కవులకు, రచయితలకు ప్రదానం చేస్తారు.

For Daily Current Affairs
శ్రీ సాయి కోచింగ్ సెంటర్,
YOU TUBE CHANNEL

సూర్య
www.suryaa.com
శనివారం | 20 సెప్టెంబరు 2025

# అభిమానుల సమక్షంలో భూమా కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు

రక్తదాన శిబిరం ఏర్పాటు

రక్తదాతలకు సర్టిఫికెట్ల అందజేత





గజమాలతో భూమా కిషోర్ రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పట్టణంలో శుక్రవారం రాష్ట్ర వైకాపా కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. భూమా కిషోర్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నాయకులు, అభిమానుల సమక్షంలో భూమా కిషోర్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అభిమానులు ఆయనను గజమాలతో సత్కరించారు. కిషోర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని తల సేమియా చిన్నారులు, గర్భిణీ స్త్రీల కోసం ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన రక్తదాతలు అందరికీ భూమ కిషోర్ రెడ్డి సర్టిఫికెట్లను అందజేశారు. నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో వైకాపా నాయకులు, భూమా కిషోర్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# మోడల్ స్కూల్ సిబ్బంది పై డీఈవో ఆగ్రహం

- జిల్లా లో అనుమతులు లేని నవోదయ సెంటర్ల పై చర్యలు

సూర్య ఎఫెక్ట్



పాము కాటుకు గురైన స్వీపర్తో మాట్లాడుతున్న డీఈవో



పాఠశాల ఆవరణంలో ని ముళ్లపొదలను పరిశీలిస్తున్న డీఈవో

**గోనెగండ్ల, మేజర్న్యూస్ :** మోడల్ స్కూల్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి ఇంత ఆజాగ్రత్తగా ఉంటే ఎలా పరిసరాలలో పాములు తేళు తిరగడం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కాదా అంటు డీఈవో శ్యాముల్ పాల్ గోనెగండ్ల మోడల్ స్కూల్ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం జిల్లా మోడల్ స్కూల్ కన్వీనర్ ఈరన్నరెడ్డి, మద్యహ్నం డీఈవో శ్యాముల్ పల్ వేరువేరుగా పాఠశాలను తనిఖీ చేశారు. శుక్రవారం సూర్య దిన ప్రతీక ఎందు మోడల్ స్కూల్ స్వీపర్ కు వీసా పురుగు కాటు అనే శిషికన ప్రచురితమైన అయింది ఎందుకు జిల్లా అధికారులు స్పందించారు. శుక్రవారం ఉదయం జిల్లా మోడల్ స్కూల్ కన్వీనర్ ఈరన్నరెడ్డి పాఠశాలలోని సిబ్బందితో విచారణ చేశారు. పాఠశాలలోని గదులలో పావ మణులు, తేళ్లు తిరుగుతున్నట్లు విచారణలో తెలిసింది. అలాగే ఒక గదిలో గబ్బిలాలు ఉన్నట్లు ఆయన గుర్తించి ఫోటోలు తీసుకున్నారు. పాఠశాలలో జరుగుతున్న నిర్లక్ష్యంకు కారణాలను నివేదిక రూపంలో జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు. మద్యహ్నం మోడల్స్కూల్ను డీఈవో శ్యాముల్పాల్ తనిఖీ చేశారు. పాముకాటుకు గురైన స్వీపర్ కృష్ణవే ణమ్మతో మాట్లాడారు. తనకు పాము కరిచిందని వైద్యం చేయించు కున్నానని ప్రస్తుతం ఆరోగ్యం బాగుందని ఆమె డీఈవోకు తెలిపారు. అనంతరం పాఠశాల చుట్టు ఉన్న ముళ్ల పొదలను, పిచ్చిమొక్కలను పరిశీలించారు. వీటిని వెంటనే తొలగించాలని వాటికి అయ్యే ఖర్చును బిల్లు రూపంలో ఇవ్వాలని నిధులను విడుదల చేస్తామన్నారు. పనులు త్వరితంగా చేపటాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. బుధవారం సంఘటనకు సంబందించిన వివరాలను పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గౌస్ను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో తాగునీటి సమస్య లేకుండా కొళాయిల మర్మత్తు చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మునిస్వామి పాల్గొన్నారు.

**నవోదయ కోచింగ్ సెంటర్లపై చర్యలు తప్పవు.. డీఈవో :** జిల్లా లోని నవోదయ కోచింగ్ సెంటర్ల పై చర్యలు తప్పవని డీవోఈ డీఈవో శ్యాముల్పాల్ అన్నారు. ఆయన మాట్లడుతూ జిల్లా వ్యాపంగా అనుమతులు లేని కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నరని కోచింగ్ సెంటర్ ల నిర్వహాకులపై అగ్రహం వ్యక్తం చేశారు. అందులో బాగంగా శుక్రవారం ఎమ్మిగనూరు లోని పలు నవోదయ కోచింగ్ సెంటర్లను తనిఖీ చేశామన్నారు. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో చదువుతున్నట్లు రికార్డు పెట్ట కోచింగ్ సెంటర్లలో విద్యార్థులు ఉంటున్నారని తెలిపారు. అనుమతులు లేని కోచింగ్ సెంటర్ల వల్ల విద్యార్థులకు పాఠశాల తరగతులు లేకుండా పోతున్నాయని అన్నారు. అందుకుగాను నవోదయ కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకుం టున్నమని అన్నారు.

# కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్గా పిబివి సుబ్బయ్య



డైరెక్టర్ బివి సుబ్బయ్యను సన్మానించిన చింతా సురేష్ బాబు

**కర్నూలు, మేజర్న్యూస్ :** కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ల జాబితా ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. కర్నూలు జిల్లాకు చెందిన జనసేన నాయకులు పిబివి సుబ్బయ్యను కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడ గొల్లపూడి బిసి సంక్షేమ భవన్లో ప్రమాణ స్వీకారం చేసి సంబంధిత పత్రాన్ని కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పేరేరి ఈశ్వర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్బాబు హాజరై సుబ్బయ్యను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు తోళ్ల మంజునాథ్, బోయ మురళీనాయుడు తదితరులున్నారు.

# కలెక్టర్ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కాటసాని



**కల్లూరు, మేజర్న్యూస్ :** కర్నూలు జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీక రించిన కలెక్టర్ డా.ఏ సిరి ని వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాం భూపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపారు.

# తీగ లాగితే డొంక కదిలింది

- పోలీసు కేసుతో కీలక మలుపు
- అక్రమ రిజిస్ట్రేషన్లకు 1982 ఆపై 2007లో పునాది
- ఎకరా అన్యాక్రాంత బాధ్యులపై కేసు నమోదు
- బనగానపల్లెలో కథ ... నంద్యాలలో డైరెక్షన్
- పాత్రధారి అహమ్మద్ హుసేన్ - సూత్రధారులు ఆ నలుగురు



రోడ్డును వారసులు స్వాధీనం చేసుకున్న దృశ్యం

**నంద్యాల, మేజర్న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా కేంద్రంలో భూ ప్రకంపన తీగ లాగితే డొంక కదిలింది. గత ఏడాది నమోదైన పోలీసు కేసు కీలక మలుపు తిరిగింది. అక్రమ రిజిస్ట్రేషన్కు 1982లో పునాది పడితే 2007లో భూ ఆక్రమణకు అగ్నికి ఆజ్యం తోడైంది. బనగానపల్లెలో మొదలైన కథ నంద్యాలలో అప్పటి అధికార కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుడి నాయకత్వంలో దర్శకత్వం తోడైంది. పాత్రదారిగా అహమ్మద్ హుసేన్ కాగా సూత్రదారులుగా భద్రిశెట్టి శివానంద ప్రసాద్, శ్రీకరి చంద్ర, మాణిక్యాల చౌదరి వెంకమ్మ కుమార్తె సంధ్యా ప్రసాద్, పూజారి రవీంద్రనాయక్లు కనిపిస్తున్నారు. పాత్రదారి అహమ్మద్ హుసేన్ అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారాల్లో పుట్టిన తేదీని మూడు సార్లు మార్చుకోగా, చివరికి తన పేరును ఒకసారి రహమ్మత్ హుసేన్గా మార్చుకున్నారు. అహమ్మద్ హుసేన్ తండ్రి పేరు టిసిలో గఫూర్ సాహెబ్గా ఉంటే అక్రమ రిజిస్ట్రేషన్లలో తండ్రి పేరు కాసీమ్ సాహెబ్గా చూపించారు. చివరికి తన ఆధార్ కార్డులో పుట్టిన తేదీని మార్చుకొని అక్రమ రిజిస్ట్రేషన్లను యద్దేచ్ఛగా చేశారు. సర్వే నెంబర్ 428-6లో 0.79 సెంట్లు, 428-5లో 0.21 సెంట్ల హక్కుదారులైన గాజుల కాసీం సాహె బ్కు సంతానం లేకపోయినా అహమ్మద్ హుసేన్ ఆయనకు కొడుకుగా గాజుల మాలాన్ బీకి మనువడుగా పెద్దల నుంచి సంక్రమించిన ఆస్తిగా చూపించి అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడ్డారు. పోలీసు కేసు విచారణ వేగవంతం కావడంతో అక్రమ రిజిస్ట్రేషన్లను చేయించుకున్న వారు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. సూర్య దినపత్రికలో నంద్యాలలో భూ ప్రకంపన అన్న శీర్షికన వచ్చిన వార్తా కథనం నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రకంపనలను సృష్టిస్తుంది. గాజుల కాసీమ్ సాహెబ్ వారసుల్లో ఒక్కరైన గాజుల మహబూబ్ బాష తాజాగా మున్సిపాలిటికి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన రహదారిని తన స్వాధీనంలోకి తీసుకున్నారు. భూ ప్రకంపనలో ఆసక్తికరమైన అంశాలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో మేజర్న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

1982వ సంవత్సరంలో అహమ్మద్ హుసేన్ అనే అతను శివానంద ప్రసాద్, సుధాకర్ బాబు, చౌదరి వెంకమ్మలకు సర్వే నెంబర్ 428-6లో 0.79 సెంట్లను అక్రమ రిజిస్ట్రేషన్ చేశారు. అప్పటికే కస్తూరిబాయి కొనుగోలు చేసిన 1.34 ఎకరాలను భర్త అయిన వీర వెంకట సత్యనారాయణ జిపిఏ చేశారు. ఈయన పై ముగ్గురితోపాటు జమునా బాయికి రిజిస్ట్రేషన్ చేశారు. 2007వ సంవత్సరంలో పై నలుగురు 428-5, 428-6లో సుమారు 17 సెంట్లను మున్సిపాలిటికి రహదారిని దానం చేశారు. సర్వే నెంబర్ 428-6లో గాజుల కాసీమ్ సాహెబ్కు చెందిన 0.79 సెంట్లను 2007వ సంవత్సరంలో గంగిశెట్టి విజయ్కుమార్కు 39.5 సెంట్లను జిపిఏగా, మరో 0.9 సెంట్లను సర్వే నెంబర్ 428-4ఏ, 428-4 బి, 428-5, 428-6ఏ పైకి విక్రయ ఖరారు నామతోపాటు జిపిఏ ఇచ్చారు. మరో 0.62 సెంట్లను ఆవే సర్వే నెంబర్లతో గంథం శ్రీకాంత్రెడ్డికి, బాదం సూర్య నారాయణరెడ్డికి,



గాజుల కాసీమ్ సాహెబ్కు చెందిన స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్

4.95 సెంట్లను అయ్యపుశెట్టి రవిశంకర్కు మొత్తంగా వెరసీ 1.16 సెంట్లను విక్రయించారు. అలాగే 2017వ సంవత్సరంలో సర్వే నెంబర్ 428-5లోని 0.21 సెంట్లు అయితే గొల్ల వెంకట లక్ష్మీకి 0.5 సెంట్లు ఆమె భర్త లక్ష్మీ నారాయణకు 0.9 సెంట్లు, అయ్యన్నకు 0.9 సెంట్లను కలిపి 0.23 సెంట్లను అహమ్మద్ హుసేన్ రిజిస్ట్రేషన్ చేశారు. 2007లో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లు అక్కడి నుంచి 2025 వరకు రిజిస్ట్రేషన్లు కొనసాగుతూ వస్తున్నాయి. గాజుల మహబూబ్ బాష ఇచ్చిన ఫిర్యాదుతో అహమ్మద్ హుసేన్తోపాటు పొట్టి అయ్యన్న, గంగిశెట్టి విజయ్కుమార్, గంథం శ్రీకాంత్రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, బొప్పటి ప్రభాకర్రెడ్డి, డా. వీరంరెడ్డి సునీల్కుమార్రెడ్డి, మాజీ కౌన్సిలర్ సలాముల్లా, డా. లహరిలపై ఎఫ్ఐఆర్ నమోదైంది. కేసు విచారణలో అహమ్మద్ హుసేన్ తన పేరును రహమత్ హుసేన్గా పేరు మార్చుకొని నంద్యాలలో సర్వే నెంబర్ 428తోపాటు పద్మావతినగర్లోని 738-2,738-3లో 0.28 సెంట్లు భవనాశి వాసుకు, మరి కొందరికి 739-3 సర్వే నెంబర్లో 0.46 సెంట్లను టీకా లక్ష్మీదేవికి అహమ్మద్ హుసేన్గా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసినట్లు అరెస్ట్ సమయంలో నేర ఒప్పుదల పంచాయతీ నామాలో అన్ని విషయాలను వెల్లడించారు. ప్రస్తుతం పోలీసులు కేసును వేగవంతం చేశారు. అక్రమ రిజిస్ట్రేషన్లను చేసిన వారితోపాటు చేయించుకున్న వారి జాబితాను సిద్ధం చేశారు. విచారణలో ఆసక్తికరమైన అంశాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తుండటంతో రాబోయే రోజుల్లో భూ ప్రకంపన ఎన్ని మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.